జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 13-1-2026 పేజీలు : 15

సిరిసిల్ల : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమవుతుండగా ఆశావహులకు రిజర్వేషన్ల ఖరారు టెన్షన్ పట్టుకుంది. సోమవారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలో తుది ఓటర్ జాబితా వెల్లడి కావడంతో ఏ క్షణమైనా రిజర్వేషన్ల ఖరారు మొదలు కానుంది, చైర్మన్ రిజర్వేషన్లు మున్సిపల్ డైరెక్టర్, వార్డు కౌన్సిలర్ రిజర్వేషన్లు కలెక్టర్ ఆధ్వర్యంలో ఖరారు కానున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినప్పటికీ కోర్టు తీర్పులు, కేంద్రం నుంచి అనుమతి రాకపోవడంతో 2019లో అమలు చేసిన విధంగానే 50 శాతానికి లోబడి రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. బీసీ డెడికేషన్ కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు అవుతాయని చర్చ జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ జనాభా ఆధారంగా, బీసీ రిజర్వేషన్లు ఓటర్ల ప్రకారం జరగనున్నాయి. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీల్లో 67 వార్డులు ఉన్నాయి. ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపల్ ఎన్నికల్లో కూడా రిజర్వేషన్ల ప్రక్రియ అదే పద్ధతిలో జరిగే అవకాశం ఉండడంతో ఆశావహుల్లో రిజర్వేషన్ల మార్పులపై ఉత్కంఠ నెలకొంది. గత ఎన్నికల్లో పోటీ చేసిన వార్డులోనే అవకాశం లభిస్తుందా, ఇతర వార్డులు వెతుక్కోవాల్సిన పరిస్థితులు వస్తాయా అనే సందిగ్ధంలో ఆశావహులు ఉన్నారు. పోటీకి సిద్ధమైన ఆశవహులు వార్డులో పర్యటిస్తూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నం మొదలుపెట్టారు.



# రిజర్వేషన్ల టెన్షన్

- ఆశావహుల్లో మార్పుల గుబులు - రెండు మున్సిపాలిటీల్లో 1,22,836 మంది ఓటర్లు - సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీలో తుది ఓటర్ జాబితా వెల్లడి - మహిళా ఓటర్లే కీలకం

### ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి

## సమస్యలను త్వరగా పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల టౌన్, జనవరి 12,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.

మిగతా 10లో...

### 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా


## సమీకృత గురుకులాలలు ప్రారంభించాలి

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు-ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పై సమీక్ష

-ప్రపంచంతో పోటి పడేలా మన విద్యార్థుల ను సిద్ధం చేయాలి

-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 12: 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ప్రారంభించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. అధికారుల కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ



సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మిగతా 7లో...

# సుల్తానాబాద్ సర్పంచ్ల ఫోరం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యం ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి**

**సుల్తానాబాద్, జనవరి 12 ( ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్ మండల సర్పంచ్ల ఫోరం నూతన మండల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఫోరం అధ్యక్ష పదవికి నామని రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుల సమష్టి అభిప్రాయంతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్లుగా ఏరుకొండ స్రవంతి రమేష్, అబ్బోజీ కవిత బ్రహ్మచారిలను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా కోదాటి సాయికిరణ్, సహాయ కార్యదర్శిగా ఉప్పు లక్ష్మి, క్యాషియర్‌గా జూపల్లి తిరుమలరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికతో సర్పంచ్ల ఫోరం కార్యకలాపాలకు మరింత బలం చేకూరనుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే సర్పంచ్ల ఫోరం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్పంచుల ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, అందరి సహకారంతో ఫోరాన్ని మరింత చురుకుగా నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మినుపల ప్రకాష్ రావు, దన్నయ్యకు దామోదర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఫోరం విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# ప్రజాసేవకు గుర్తింపుగా. వివేకానంద స్ఫూర్తి పురస్కార అవార్డు అందుకున్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కోపగోని సారయ్య గౌడ్ కు. ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి గా సుమారు 30 సంవత్సరాల పాటు. ప్రజలకు అందుబాటులో ఉండి. ప్రజాసేవ చేస్తున్నందుకు ఆయన ప్రజాసేవను గుర్తించి హైదరాబాదులోని .త్యాగరాజ గాన .సభలో శ్రీ స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారాన్ని సోమవారం రోజున అందుకున్నారు. జాతీయ తెలుగు సరస్వతి పరిషత్ ఆది లీల ఫౌండేషన్. న్యూఢిల్లీ వారు సంయుక్తంగా నిర్వహించిన .వివేకానంద జయంతి సందర్భంగా ఈ అవార్డును మాజీ మంత్రి వేణుగోపాల్ చారి. వాకుల భరణం కృష్ణమోహన్. మేజిస్ట్రేట్ టీ నర్సింహారెడ్డి లా చేతులమీదుగా. అందుకున్నారు .ఈ కార్యక్రమంలో జాతీయ తెలుగు సరస్వతి పరిషత్ అధ్యక్షుడు కేసిరాజు రాంప్రసాద్ .ఆ



శాఖ తెలంగాణ విభాగం ప్రధాన కార్యదర్శి ఇప్పలపల్లి చంద్రహాస్. హాదిలీల ఫౌండేషన్ న్యూఢిల్లీ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ .తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎస్సార్ డ్రైనేజీ పనులపై రాజకీయ ఉద్రిక్తత

**- జోన్-1 కార్మికుల అభ్యంతరంతో నిలిచిన డ్రైనేజీ పనులు**



**రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** సింగరేణి సీఎస్సార్ నిధులతో నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ పనులు ఆర్జీ-3 ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తతకు దారి తీశాయి. సింగరేణి రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణాన్ని ఆనుకుని మూడు గ్రామపంచాయతీల పరిధిలోని నివాస కాలనీల మురుగునీటిని ప్రధాన కాలువకు మళ్లించేలా ప్రతిపాదించిన ఈ డ్రైనేజీ ప్రాజెక్టుపై జోన్-1 లో నివసిస్తున్న సింగరేణి కార్మికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనులు నిలిచిపోయాయి. సుమారు రూ.18 లక్షల సీఎస్సార్ నిధులతో రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ నుంచి కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణానగర్ మీదుగా, పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి జోన్-1 కార్మికుల నివాస సముదాయాన్ని దాటి పెద్దపల్లి--మంథని ప్రధాన రహదారిపై ఉన్న ప్రధాన డ్రైనేజీ కెనాల్‌లో కలిపే విధంగా ఈ కాలువను నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే ఈ డ్రైనేజీ జోన్-1 నివాస ప్రాంతాన్ని గుండా వెళ్లడం వల్ల దుర్వాసన, మలినాలు, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కార్మికులు అభ్యంతరం తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం జోన్-1కు చెందిన సింగరేణి కార్మిక కుటుంబాలు ఆర్జీ--3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదనను కలిసి తమ అభ్యంతరాలను వివరించగా, సాయంత్రం ఆయన ప్రతిపాదిత డ్రైనేజీ మార్గాన్ని స్వయంగా పరిశీలించారు. ఆర్జీ--3 ఏరియా ప్రతినిధ్య సంఘం రెసిడెన్షియల్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి కాలనీ వీధుల ను, డ్రైనేజీ నిర్మాణ స్థల పరిశీలన చేసిన జీఎం, వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రస్తుతానికి పనులు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు, ఈ డ్రైనేజీ నిర్మాణంతో తీవ్ర పారిశుధ్య సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని ఆశించిన రాంనగర్, కృష్ణానగర్ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాలనీలో మురికినీరు నిలిచి, పరిసరాలు చెరువులా మారడంతో పందులు, వీధి కుక్కలు సంచరిస్తున్నాయని, దీంతో అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని వారు వాపోయారు. పిల్లలు వీధి కుక్కల దాడులకు గురవుతున్నారని, డ్రైనేజీ పూర్తయితే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావించగా, అర్ధాంతరంగా పనులు ఆగిపోవడం తమను తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపారు. మూడు గ్రామపంచాయతీలకు సంబంధించిన కాలనీల మురుగునీటి సమస్యకు ఒకే పరిష్కారంగా ప్రతిపాదించిన ఈ డ్రైనేజీ ప్రాజెక్ట్ కార్మికుల అభ్యంతరాలు, కాలనీవాసుల అవసరాల మధ్య చిక్కుకుని రాజకీయ, సామాజిక ఉద్రిక్తతకు దారి తీసిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్యకు అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం త్వరగా కనుగొనాలని వారు కోరుతున్నారు. జీఎం పరిశీలనలో పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్, కల్వచర్ల గ్రామ సర్పంచ్ రెండ్ల శారదకుమారస్వామి, ఆర్జి త్రీ ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బత్తుల రమేష్, తాళ్లపల్లి నారాయణ, సత్రం సమ్మయ్య, బుద్దె సదానందం, పన్నూరు ఉప సర్పంచ్ మల్లీశ్వరి, రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ వార్డు మెంబర్లు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణితేజ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగుల కరువు భత్యం విడుదలపై హర్షం

**సిరిసిల్ల టౌన్ జనవరి 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కరువు భత్యాన్ని (డిఏ) 30.03 శాతం నుండి 33.67 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘం నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీఓ జిల్లా సంఘం అధ్యక్షులు ఎలుసాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా డీఏ పెంపును ప్రకటించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పెంపు ఉద్యోగుల ఆర్థిక భద్రతకు ఎంతో దోహదపడుతుందని, ప్రభుత్వంతో నిరంతరం జరిపిన చర్చల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం అలుపెరగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శనం మాట్లాడుతూ ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ త్వరలోనే ముఖ్యమంత్రితో జరగబోయే అధికారిక సమావేశంలో ఉద్యోగుల ఇతర గ్రీవెన్స్‌లు, పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీఎన్జీఓ జిల్లా సహ అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, జిల్లా కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా ఈ డీఏ పెంపు పట్ల తమ సంతోషాన్ని ప్రకటిస్తూ, క్షేత్రస్థాయిలో ఉద్యోగులందరికీ ఇది ఎంతో ఊరటనిచ్చే విషయమని కొనియాడారు.



# ఆపద్బాంధవుడు బండి శ్రీకాంత్

**36 సార్లు రక్తదానం**



**ధర్మారం,జనవరి12 (ప్రజా జ్యోతి న్యూస్):** ఆస్పత్రిలో ఉండి రక్తం అవసరమున్న రోగులకు ఆపద్బాంధవునీల ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన బండి శ్రీకాంత్ 36 సార్లు రక్తదానం చేశాడు. దొంగతుర్తి యువకుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కొడారి మంగ హమ్మయ్య ఎందరో రోగులకు రక్త దానం చేసి ప్రాణాలు నిలబెట్టిన బండి శ్రీకాంత్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తమ్మడవేణి రాజయ్య,వార్డు మెంబర్స్ కొమ్ము శ్రావణి పరమేష్,బండి రాజేశ్వరి (సురేష్ ),గొట్టే మధుకర్,మాజీ ఉపసర్పంచ్ పెరుక బానేష్,యూత్ బొంగాని అరుణ్,లింగం బాలరాజు,మహేష్, కాల్వ కుమార్,రంజిత్,తిరుమలేష్, అనిల్,కిరణ్,శ్రవణ్, హరీష్,కార్తీక్, యువకులు పాల్గొన్నారు.

# గోదా రంగనాథుల కళ్యాణంకు హాజరు అయినా ప్రభుత్వవిప్

**వేములవాడ, జనవరి, 12: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం లోనిఎదురుగట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రో శిడి రాజు సర్పంచ్ సంధ్య తిరుపతి మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ చైర్మన్ మారపెల్లి కరుణాకర్. వకుళభరణం శ్రీనివాస్.వైస్ చైర్మన్ రాఘవరెడ్డి. రమేష్. కార్తిక్ పంతులు, నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.


## గోదారంగనాథస్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

కోనారావుపేట: జనవరి.12(ప్రజాజ్యోతి): కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో గోదారంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.అనంతరం కనగర్తి గ్రామంలో యంగ్ పవర్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ అభివృద్ధికి రూ.10 వేల విరాళం

రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) : సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ అభివృద్ధికి మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ రూ.10 వేల విరాళం అందించారు. ఆర్జీ-3 ప్రాంతంలో ప్రైవేట్ సెక్యూరిటీ సేవలు నిర్వహిస్తున్న ఆయన, ఆలయ నిర్వహణకు తోడ్పాటుగా ఈ విరాళాన్ని అందించడం అభినందనీయం అని దేవాలయ కమిటీ పేర్కొంది. ఇటీవల దేవాలయ అభివృద్ధికి సహకారం అందించాలని ఆలయ ప్రతినిధులు ఆయనను కోరగా, వెంటనే స్పందించి రూ.10 వేలను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహంత్ అర్జున్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రావికంటి గుండయ్య, వైస్ చైర్మన్ గుండ శంకరయ్య, మాజీ చైర్మన్ దొంతుల సురేష్, కేశెట్టి శ్రీనివాస్‌తో పాటు పలువురు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శీతకాల తైక్వాండో శిక్షణ తరగతులు

కొనరావుపేట: జనవరి.12(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో శీతాకాలం టైక్వాండో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శీతాకాలంలో ఉచితంగా తైక్వాండో తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో బాలికలకు ఆపదలో నుంచి బయటపడే మెలకువలను, శారీరక దృఢత్వం మానసిక ధైర్యం తోపాటు క్రమశిక్షణ నేర్పించడం జరుగుతుందన్నారు. ఉచితంగా నిర్వహించే ఈ తరగతులకు బాలికలను పంపించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.ఈ తరగతులకు కరీంనగర్ తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, మాస్టర్ రమ్య లు విచ్చేసి బాలికలకు ప్రత్యేకంగా శిక్షణను అందించారు. శిక్షణ తరగతులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించి బాలికలను అభినందించారు.



## సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీకి రామగిరిలో ఘన స్వాగతం

రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా సాగుతున్న క్రీడా జ్యోతి ర్యాలీ సోమవారం పెద్దపల్లి నుంచి కమాన్‌పూర్ మండలం మీదుగా రామగిరి మండలంలోని పన్నూరు 'ఎక్స్ రోడ్ వద్దకు చేరుకుంది. క్రీడల పట్ల యువతలో ఉత్సాహం, ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ క్రీడా జ్యోతి ర్యాలీని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.పన్నూరు 'ఎక్స్ రోడ్ వద్ద రామగిరి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీకి ఘనంగా స్వాగతం పలికారు. క్రీడా జ్యోతి ర్యాలీని ఎంపిడిఓ శైలజారాణి, పన్నూరు సర్పంచ్ మహేష్, సూపరింటెండెంట్ ఉమేష్, ఈసీ మౌనిక, సెక్రటరీలు ప్రేమలత, స్వప్న, సీఓ సత్యం, టీఏలు అఖిల, సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించి ముందుకు సాగనంపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం,



నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని వారు పిలుపునిచ్చారు. క్రీడా జ్యోతి ర్యాలీ పన్నూరు మీదుగా తదుపరి మండలాలకు కొనసాగుతుండగా, స్థానిక ప్రజలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలతో క్రీడలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని మరింత పెంచుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## నేత్రదానంతో అమరుడైన బత్తుల వినయ్ కుమార్

రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) : జీవితం ముగిసిన తర్వాత కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉదాత్త హృదయానికి నిదర్శనంగా బత్తుల వినయ్ కుమార్ నిలిచారు. సెంటినరీ కాలనీకి చెందిన వినయ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు తీసుకున్న ధైర్యమైన నేత్రదాన నిర్ణయం సమాజాన్ని చలింపజేసింది. తమ కుమారుడి మృతితో కుదేలైనప్పటికీ, ఆ విషాదాన్ని సేవగా మార్చాలని తల్లి రాధమ్మ, అన్నయ్యలు రాజశేఖర్, విద్యాసాగర్ నిర్ణయించుకున్నారు. వినయ్ కుమార్ నేత్రాలను దానం చేస్తే కనీసం ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు వెలుగుతాయని భావించి వారు వెంటనే చర్యలు చేపట్టారు. ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డికి తెలియజేయగా, ఆయన సదాశయ ఫౌండేషన్ సహకారంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సాంకేతిక నిపుణుడు ప్రదీప్ నేత్రాలను సేకరించడంతో, ఈ దానంతో ఇద్దరు చూపులేని వ్యక్తులకు కొత్త జీవితం దక్కే అవకాశం ఏర్పడింది. వ్యక్తిగత నష్టాన్ని మానవ సేవగా మలిచిన వినయ్



కుటుంబ నిర్ణయం పలువురికి స్ఫూర్తిగా మారింది. ఈ సందర్భంగా బత్తుల వినయ్ కుమార్ కుటుంబాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధులు, సదాశయ ఫౌండేషన్ సభ్యులు ఘనంగా అభినందించారు. నేత్రదానం వంటి మహత్తర కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, వార్డు సభ్యురాలు రమతో పాటు బంధుమిత్రులు పాల్గొని కుటుంబ సభ్యుల సేవాదృక్పథాన్ని కొనియాడారు.

## మేకల మార్కెట్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు ఘన సన్మానం

రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) : సెంటినరీ కాలనీలోని మేకల మార్కెట్‌లో ఇటీవల ఎన్నికైన రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్‌లను సోమవారం మేకల మార్కెట్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైసమ్మ దేవాలయంలో పూజారి శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన ప్రజాప్రతినిధులకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం సర్పంచ్‌లకు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, మేకల మార్కెట్ అభివృద్ధి, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ



మేకల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒర్రె సురేష్‌తో పాటు ఒర్రె సదయ్య, అల్వాల వెంకన్న, అల్వాల తిరుపతి, బత్తిని ఐలయ్య, బనుక అంజి, ఎండీ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు అలిశెట్టి ప్రభాకర్

వేములవాడ, జనవరి, 12: ప్రజాజ్యోతి. నా మరణం చివరి మరణం కాదు,సగర్వముగా ప్రకటించిన అక్షర యోధుడు అలిశెట్టి. ప్రభాకర్, జయంతి సందర్భంగా వేములవాడ మునిసిపల్ పరిధి లోని శాత్రజపల్లిలో అలిశెట్టి చిత్ర పటం పూలమాలలు వేసి ఘణ ముగానివాళు లుఅర్పించారు.ఉన్నత పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయుడు



వికృతి. లక్ష్మి నారాయణ,మాట్లాడుచు కష్టంజీవి, బ్రతుకును సిరాలో నింపి అగ్గిని పుట్టించినోడు, కలం తో కవాతు చేసినోడు అలిశెట్టి. ప్రభాకర్,అని చెప్పారు.ఇట్టి కార్యక్రమం లో గ్రామ యువకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఆమాలి కార్మికుని మృతి పట్ల కుటుంబానికి ఆమాలి సంఘం ఆర్థిక సహాయం



**వేములవాడ, జనవరి, 12:ప్రజాజ్యోతి.**
బూర్ల రాజయ్య కార్మికుని మృతిపట్ల సంఘ నేతలు పొలాస నరేందర్, గజ్జెల శేఖర్,గుండం బాలయ్యలు ప్రగాఢసానుభూతిని తెలిపారు.వేములవాడ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బూర్ల రాజయ్య తండ్రి నర్సయ్య వయస్సు 45 ఏండ్లు అనారోగ్యంతో మృతి చెందగా,ఈ రోజు రాజయ్య స్వగ్రామంలోని నివాసానికి వెళ్లి అతని కుటుంబా నికి 5,000 రూపాయలు నగదు, 50 కిలోల బియ్యాన్ని హమాలీ కార్మిక సంఘంమండలఅధ్యక్షులు గజ్జెలశేఖర్,హమాలీసంఘనేతలు గంగాధర రాజ్ కుమార్, గురగల్ల శ్రీనివాస్,చంద్రగిరి బాబు,గురగల్ల రాజయ్య,చంద్రగిరి.శ్రీను,లింగంపల్లి ప్రవీన్లు సహాయాన్ని అందజేశారు.హమాలీ కార్మికుడు బూర్ల రాజయ్య మృతి పట్ల మండల హమాలీ సంఘం గౌరవఅధ్యక్షులు పొలాస నరేందర్,మండలప్రధానకార్యదర్శిగుండం.బాలయ్య,పిట్టల.లచ్చయ్య, స్వామి తదితరులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద హమాలీ బూర రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సంఘ గౌరవ అధ్యక్షులు పొలాసనరేందర్ ప్రభుత్వాన్ని,మండలఅధికారులను కోరారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**తిమ్మాపూర్ జనవరి 12 ( ప్రజాజ్యోతి ):**
గునుకుల కొండాపూర్ గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని గ్రామ యువత గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి యువకులకు క్రికెట్ పోటీలు ప్రారంభించరు క్రికెట్ ఆర్గనైజర్ ఎన్ రాజు ఉపసర్పంచ్ గ్రామ కార్యదర్శి రాజేష్ సభ్యులు చో క్కల లక్ష్మయ్య,చోక్కల సంగీత శ్రీనివాస్,పరుశురాం,బూట్ల శ్రీలత సంపత్,సుధగోని సాయి తేజ, హనుమండ్ల యాదగిరి సొల్లు



హరీష్,లింగంపల్లి రేణుక, క్రాంతి,కొరివి నాగమ్మ,కొంకటి గణేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా వేములవాడకు పోటెత్తిన భక్తులు

**వేములవాడ, జనవరి, 12:ప్రజాజ్యోతి.**
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమే శ్వర స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు.స్వామివారి దర్శనానికి 5 గంటల సమయం. దేవాలయంలో ప్రధాన మొక్కుబడిఅయినకోడెమొక్కులుచెల్లించుకుంటున్నభక్తులు.భక్తుల రద్దీకిఅనుగుణంగాఏర్పాటుచేసినఆలయఅధికారులు.

# సుల్తానాబాద్‌లో సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**సుల్తానాబాద్, జనవరి 12(ప్రజా జ్యోతి):**
పెద్దపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ రాజయ్య,స్పోర్ట్స్ క్లబ్



క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించుకోవాలని సూచించారు. సీఎం కప్ ద్వారా దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో సీనియర్

అధ్యక్ష కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ ,పాల్గొని క్రీడాజ్యోతిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ, పట్టణ స్థాయిలోని క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు

క్రీడాకారులు గుణపతి, అమీర్ శెట్టి రాజలింగం, అబ్బయ్య గౌడ్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,పేట కార్యదర్శి దాసరి రమేష్, గెల్లు మధుకర్, ఆలేటి సంపత్, వెంకటేష్, ప్రణయ్, సత్యం, శివ, ఎల్లె రాజు అజ్జుతో పాటు పలువురు క్రీడాకారులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎల్ ఓసిలనుమంజూరుచేపించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్

**వేములవాడ, జనవరి, 12: ప్రజాజ్యోతిః**
వేములవాడ నియోజవర్గం కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన వి.మల్లేశం కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితోచర్చలుజరిపిప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనేవైద్యఖర్చులకుడబ్బులను మంజూరు చేపించారు.ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మైలారం గ్రామానికి బోటు సౌకర్యం





**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (ప్రజాజ్యోతి):**కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం నుండి కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామం కు వెళ్ళుటకు బోటు సౌకర్యాన్ని సోమవారం మాజీ మంత్రికరీంనగర్ఎమ్మెల్యేగంగులకమలాకర్ప్రారంభించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూకరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో ఈనెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు శ్రీ భ్రమరాంబ సమేత స్వయంభు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయనీ బ్రహ్మోత్సవాలతో పాటు మహా రుద్ర యాగం జరగనుందని ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి అనేకమంది భక్తులు మైలారం వెళ్లి స్వామివారిని దర్శించుకుంటారని, కరీంనగర్ నుండి మైలారం రోడ్డు మార్గం ద్వారా వెళ్ళుటకు సుమారు 45 నిమిషముల సమయం పడుతుందని అదే బోటు ద్వారా ప్రయాణం చేస్తే 20 నిమిషాలలో మైలారం చేరుకోవచ్చు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లోయర్ మానేరు డ్యామ్ లో బోట్లను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.మహా జాతర సందర్భంగా భక్తులకు త్వరగా వెళ్లి వచ్చుటకు అవకాశం కల్పించాలని టూరిజం శాఖకు విజ్ఞప్తి చేయగా వారు బోటు నడుపుటకు అనుమతులు ఇచ్చారన్నారు. ఈ బోటు ఈనెల 16 నుండి 18 వరకు మూడు రోజులపాటు నడుస్తుందని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మామిడాల నాగసాయి శర్మ మాట్లాడుతూ.. ఈనెల 16వ తేదీన గోపూజ గురు వందనం గణపతి పూజ పుణ్యాహవచనం, 17వ తేదీన ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, 18వ తేదీన మల్లన్న పెద్దపట్నం కేతకి మేడ లమ్మ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం తో పాటు మల్లన్న అగ్ని గుండాల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ బ్రహ్మోత్సవ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు.. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మామిడాల నాగ సాయి శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ వరాల పరశురాములు, మాజీ సర్పంచ్ జక్కనపల్లి సత్తయ్య, నాయకులు తోట కోటేశ్వర్ పటేల్ , నేతిరవి వర్మ, దుద్దేల శ్రీధర్ , మిడిదొడ్డి నవీన్ ,నూకల నాగరాజు, నందెల్లి సన్నీ,మరియు పలువురు ఆలయ కమిటీ బాధ్యులు.. టూరిజం శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి' దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (ప్రజాజ్యోతి):**ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 249 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 42, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**జమ్మికుంట, జనవరి12 ( ప్రజాజ్యోతి ) :**
జమ్మికుంట పట్టణంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ 12 జనవరి 1863లో కొలకత్తా నగరం లో స్వామి వివేకానంద జన్మించారని, ఆయన చిన్నతనం నుండి రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు గా ఆధ్యాత్మిక మార్గంలో నడిచారని అన్నారు.. స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర నాథ్ దత్తా అని, వేదాంత, యోగ తత్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడని అన్నారు. తూర్పు దేశాల తత్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర లో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు.. భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. 39 ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించింది.




చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొంతుల రాజ్ కుమార్, కైలాసకోటి గణేష్, పాకాల రవిందర్, శశికళ, మోతె స్వామి, స్వరూప, నిరుపారాణి, కేస స్వరూప, రావుల శ్రీను, కొర్లె నగేష్, బల్సుకూరి రాజేష్, తూడి రవిచందర్, మోడెం రాజు, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరం రవి, శ్రీవర్ధి అఖిల్, ఉడుగుల మహేందర్, అప్పాల రవిందర్, యాంసాని సమ్మయ్య, గట్టు రాకేష్, వీనవంక శివ, మేరుపూరి రాజు, పోడేటి అనిల్, బొజ్జ శరత్, పసునూటి శివ, దార కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపల్లె గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద పాపయ్యపల్లె గ్రామ సర్పంచ్ చెన్నవేని పరశురాములు**

**తంగళ్ళపల్లి జనవరి 12 (ప్రజా జ్యోతి):**
పాపయ్యపల్లె గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాపయ్యపల్లె గ్రామ సర్పంచ్ చెన్నవేని పరశురాములు మాట్లాడుతూ తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పి యువతను మేల్కొల్పిన దార్శనికుడు వివేకానందుడని కొనియాడారు. ఆయన జీవిత గాథను ప్రతి భారతీయుడు, ముఖ్యంగా యువత తప్పక చదవాలని సూచించారు. స్వామి వివేకానంద బోధనలను అనుసరించి ఆయన అడుగుజాడల్లో నడిస్తే యువతకు తిరుగులేదని స్పష్టం చేశారు. చిన్న వయసులోనేకాలంచెల్లి మన మధ్య లేకపోయినా,సూర్యచంద్రులు



ఉన్నంతకాలం ఆయన ఆదర్శాలు చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోగు అనిల్, వార్డు మెంబర్లు బొజ్జ దేవరాజు,చెన్నవేని తిరుపతి,బొజ్జ దేవరాజు,బొజ్జ రాజేంద్రప్రసాద్,ఎర్రెడ్డి వెంకట్ రెడ్డి,సొల్ల కొమురయ్య,బొజ్జ వివేక్,నక్క తిరుపతి,గంభీరావుపేట రాజు,బొజ్జ వంశీ,వేల్పుల మల్లేశం మొదలగువారు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఎన్టిపిసి,( ప్రజాజ్యోతి), జనవరి 12:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట,కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన



కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట,కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100అబ్రిశ్రీకు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

**ధర్మారం,జనవరి12(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం కొత్తూరు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు ధర్మారం తహసీల్దార్ డి.శ్రీనివాస్ ను కలిసి సోమవారం వినతి పత్రం సమర్పించారు.గ్రామంలోని సర్వే నంబర్ 107లో గల ప్రభుత్వ భూమిలో హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.రైతులు



పండించే ధాన్యం నిల్వలకు అక్కడ గోదాం నిర్మించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించినట్లు విచారణలో తేలితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు. సర్పంచ్ వెంట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య,వార్డు సభ్యులు నెరువట్ల రవి, నెరువట్ల మహేందర్ ఉన్నారు.

## పర్లపల్లి లో వివేకానందుని జయంతి వేడుకలు

**తిమ్మాపూర్ జనవరి 12 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం లో సోమవారం భారతీయ ఆధ్యాత్మిక తాత్వికుడు స్వామి వివేకానందుని 163 వ జయంతి వేడుకలను నిర్వహించారు. బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వివేకానందుని చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,కార్యకర్తలు ఐల రాజశేఖర్,మాడిశెట్టి నరేష్, హరికృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ లిస్ట్ తుది జాబితా విడుదల

**మున్సిపల్ కమిషనర్ టి. రమేష్**

**సుల్తానాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి):**
త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల మొత్తం 35 ఓటర్ దరఖాస్తులు అందాయని, వాటిలో 14 దరఖాస్తులను పరిశీలన అనంతరం సంబంధిత వార్డుల్లో ఓటర్లుగా చేర్చామని తెలిపారు. మిగిలిన 21 దరఖాస్తులు నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో తిరస్కరించబడినట్లు పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 15 వార్డుల్లో కలిపి 16,824 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీటిలో అత్యల్పంగా 5వ వార్డులో 1,003 మంది ఓటర్లు, అత్యధికంగా 12వ వార్డులో 1,229 మంది ఓటర్లు నమోదై ఉన్నారని చెప్పారు. మిగిలిన 13 వార్డుల్లో దాదాపుగా 1,000 నుంచి 1,100 మంది వరకు ఓటర్లు ఉన్నట్లు వివరించారు.ఈ నెల 16వ తేదీన పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ జాబితాను ప్రకటిస్తామని, అన్ని వార్డులకు సంబంధించిన ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్ టి. రమేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, ఏఈ రాజ్‌కుమార్‌తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## పారిశుద్ధ పనులను ప్రారంభించిన

**సర్పంచ్ యం.మంగ**

**ధర్మారం,జనవరి12(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండలం రామయ్య పల్లి గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ గ్రామంలో పారిశుద్ధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.కోట కాలనీ నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు రహదారికి ఇరువైపులా బ్లేడు ట్రాక్టర్ తో చదును చేయించారు.గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగ మాట్లాడుతూ... గ్రామంలో ప్రజలు రోడ్లపై చెత్త చెదారం వేయరాదని సూచించారు. గ్రామం శుభ్రంగా ఉంచుకోవడం కొరకు,అభివృద్ధి కొరకు ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలోని యువత కొరకు ప్రభుత్వం పాఠశాల క్రీడ మైదానాన్ని చదును చేశామన్నారు. యువకులు క్రీడా మైదానాన్ని ఉపయోగించుకొని క్రీడ పోటీలలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూతగడ్డ గట్టమ్మ, గ్రామ కార్యదర్శి ప్రకాష్,వార్డు సభ్యులు బాలయ్య,సుజాత రవి,శ్రీకాంత్,గాయత్రిసత్తయ్య,లక్ష్మీబాలయ్య, మధుకర్,శ్రీనివాస్,యూత్ నాయకులు భూతగడ్డ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా మల్కాపేట సర్పంచ్ బోయిని దేవరాజు**

**కోనరావుపేట: జనవరి.12(ప్రజా జ్యోతి) :** కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో సర్పంచుల ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు హాజరై ఈ సమావేశంలో సర్పంచుల ఫోరం కన్వీనర్ గా (అధ్యక్షులు) మల్కాపేట సర్పంచ్ బోయిని దేవరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయం పెంపొందించడం ఫోరం ప్రధాన లక్ష్యమని అన్నారు సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని





వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# డీ--83 ఉపకాల్వకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఎ జనవరి 12 (ప్రజాజ్యోతి) :** ఎస్సారెస్పీ డీ--83 ఉపకాల్వ ఆర్ఎస్డీ--4ను వెంటనే మరమ్మత్తులు చేపట్టి, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చిట్టచివరి గ్రామాలైన జాఫర్ ఖాన్‌పేట, పెద్దరాతిపల్లి, ఇద్దులాపూర్ రైతులకు ఎస్సారెస్పీ నుంచి సాగునీరు అందడం లేదని తెలిపారు. ఉపకాల్వలో మరమ్మత్తులు చేయకపోవడం,



పిచ్చిమొక్కలు అధికంగా పెరగడం వల్ల నీటి ప్రవాహం పూర్తిగా అడ్డంకి పడుతోందన్నారు. ఉపకాల్వకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టి, పిచ్చిమొక్కలను తొలగించి రెండో విడతలోనైనా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. లేకపోతే చివరి ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేక్ పటేల్‌తో పాటు బీసీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్ నేత, పలువురు రైతులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్ విద్యార్థి అభినందించిన జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్

**ఇస్రోలు సందర్శించే ఏర్పాటు చేయాలని డిఎస్ఓను ఆదేశం**

**ఎల్లారెడ్డిపేట జనవరి 12 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల కు చెందిన విద్యార్థి ఈ శ్రవంతేజకు జాతీయస్థాయిలో ఎంపికైనందున సోమవారం రోజు జిల్లా కలెక్టర్ విద్యార్థిని అతని ప్రాజెక్టు తెలుసుకొని అభినందించారు. మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారిమా అగర్వాల్ జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్యతో ఈ విద్యార్థులను ఇస్రో కు సందర్శించే ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు .వారిలో సృజనాత్మకతను వెలికి తీయవచ్చునని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య ,గైడ్




నాయిని భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి : చీటి వెంకటనర్సింగరావు



**ముస్తాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల పట్టణంలోని 33వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్, సీనియర్ నాయకులు చీటి వెంకటనర్సింగరావు విస్తృతంగా పర్యటించారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చీటి వెంకటనర్సింగరావు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా బి ఆర్ ఎస్ పార్టీ జెండాను విజయకేతనంగా ఎగురవేయాలని అన్నారు. ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు మాజీ కౌన్సిలర్ గడ్డం లత భాస్కర్ , చిప్పాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య , బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైతి నవీన్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, బి ఆర్ ఎస్ పార్టీ 33వ వార్డు అధ్యక్షులు ఎండీ పాషా, యూత్ అధ్యక్షులు మూడేం సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లాలకు బీసీ మహనీయుల పేర్లు పెట్టాలి

**- పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ ఛైర్మన్ కొండి సతీష్ డిమాండ్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధిఎ జనవరి 12 (ప్రజాజ్యోతి) :**రాష్ట్రంలో జిల్లాల



పునర్‌వ్యవస్థీకరణ నేపథ్యంలో జిల్లాలకు బీసీ మహనీయుల పేర్లు పెట్టాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ ఛైర్మన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, గత ప్రభుత్వం అశాస్త్రీయంగా రూపొందించిన జిల్లాలను సరిదిద్దుతూ పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ చేపట్టాలనుకోవడం శు భపరిణామమని పేర్కొన్నారు. అయితే జిల్లాలకు కేవలం అగ్రకుల నేతల పేర్లు మాత్రమే పెట్టి సరిపెట్టుకోవడం సరికాదని అన్నారు. బీసీల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన బీసీ మహనీయులు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని, వారి సేవలను గుర్తిస్తూ జిల్లాలకు వారి పేర్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కొండా లక్ష్మణ్ బాపుజీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి బీసీ మహనీయుల పేర్లను జిల్లాలకు పెట్టకపోతే, రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకతాటిపైకి తీసుకువచ్చి బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని కొండి సతీష్ హెచ్చరించారు.

# చీకోడు గ్రామానికి సిద్దిపేట డిపో బస్సు కోసం వినతి



**ముస్తాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ని కలిసి చీకోడు గ్రామానికి సిద్ధిపేట డిపో బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, పండుగల అనంతరం బస్సు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , చీకొడు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, కొండల్ రెడ్డి, కంపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కర్రెడ్ల తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో నర్సరీల నిర్వాహకంపై శిక్షణ

**ఎంపీడీవో కా లికోట రామ్మోహన్ చారి.**

**కాల్వ శ్రీరాంపూర్. జనవరి 13 (ప్రజా జ్యోతి):** కాలువ శ్రీరాంపూర్ మండలంలోని. తారుపల్లి గ్రామంలో. ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. ఆధ్వర్యంలో. సోమవారం రోజున. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నర్సరీల నిర్వహకంపై గ్రామ సెక్రటరీలు. ఫీల్డ్ అసిస్టెంట్ లతో. శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు మంగిలాల్. వాయు కుమార్. ఏ పీ ఓ మంజుల. ఎంపీ ఓ మహమ్మద్ హరి వు. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్. సర్పంచ్ స్వరూప. తదితరులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జనవరి 12:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేసిన సుడా చైర్మన్**




**కరీంనగర్ టౌన్ జనవరి 12 (ప్రజాజ్యోతి):** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడుతూ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహనతో పార్లమెంట్ లో గళం ఎత్తడమే కాకుండా మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తూ గాంధీ,నెహ్రూ ఇందిర,రాజీవ్ ల ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని నరేందర్ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,ఖంరోద్దీన్,లయక్, షభాన మహమ్మద్,ముల్కల కవిత, మీరాజ్,కీర్తి కుమార్,సుదర్శన్,మాసూమ్ ఖాన్,మహమ్మద్ భారీ,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

**చొప్పదండి ,జనవరి 12 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలో



వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశం అధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి గా మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తూరి మహేష్ రాగాముస్సిపల్ వైస్ చేర్మేన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్ లు పెరుమండ్ల గంగయ్య, నలుమాచు రామక్రిష్ణ, మహేశుని మల్లేశం,దండె క్రిష్ణ, రాజన్నల రాజు, ముద్దం తిరుపతి, బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, ఎలిగేటి దామోదర్, క్లబ్ కోశాధికారి సిరిపురం తిరుపతి, క్లబ్ సభ్యులు తాటిపెల్లి అంజయ్య, దూస రాము, మావురపు నాగయ్య, గోవులకొండ అంజనేయులు,దండె శ్రీనివాస్, వొద్నాల తిరుపతి, గుండ్ల శంకర్, పబ్బతి రవి, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూధర్మానికి పునరుజ్జీవం పోసిన వివేకానంద

**యువతకు ఆయన జీవితం ప్రేరణకేంద్రం- ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సందీప్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఎ జనవరి 12 (ప్రజాజ్యోతి) :** బ్రిటిష్ పాలన కాలంలో దమనకాండ కారణంగా ప్రాభవాన్ని కోల్పోయిన సనాతన హిందూధర్మానికి పునరుజ్జీవం పోసిన మహానుభావుడు స్వామి వివేకానంద అని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మారం సందీప్ అన్నారు. వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ, సుమారు నాలుగు శతాబ్దాల విదేశీ దాడుల కారణంగా అస్తిత్వ సంక్షోభానికి గురైన హిందూ సంస్కృతిని ప్రపంచానికి మళ్లీ పరిచయం చేసిన విశ్వగురువు వివేకానంద అని పేర్కొన్నారు. మృత్యుముఖంలోకి వెళ్తున్న సనాతన సంస్కృతికి జీవం పోసి, భారతదేశాన్ని ఆధ్యాత్మికంగా ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు.ప్రపంచ మానవాళికి శాంతి, మోక్ష మార్గాన్ని బోధించిన యుగపురుషుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. 1863 జనవరి 12న కలకత్తాలో భువనేశ్వరి దేవి, విశ్వనాథ దత్త దంపతులకు జన్మించిన నరేంద్రుడు, శ్రీ రామకృష్ణ పరమహంస శిష్యత్వంలో ఆధ్యాత్మిక జ్ఞానం సంపాదించి వివేకానందగా ప్రపంచ ఖ్యాతిని పొందాడని గుర్తు చేశారు.వివేకానంద ప్రసంగాలు భారత స్వాతంత్ర్య ఉద్యమానికి, అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలంటే వివేకానంద ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా గత 78 సంవత్సరాలుగా దేశసేవలో నిమగ్నమైన జాతీయవాద విద్యార్థి సంస్థ ఏబీవీపీ ద్వారా యువత దేశసేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జోనల్ ఇంచార్జ్ గణేష్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, నాయకులు పవన్, అరవింద్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలలు ప్రారంభించాలి

**-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు-ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పై సమీక్ష**

**-ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థుల ను సిద్ధం చేయాలి**

**-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 12:** 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ప్రారంభించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. అధికారుల కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, 2027-28 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశం పై జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆభరణాలకు మెరుగులు దిద్దుతానని మోసం చేసిన బిహారీ గ్యాంగ్ ఇద్దరిపై కేసు నమోదు



**ఎల్లారెడ్డిపేట జనవరి 12 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో ఇద్దరూ బీహార్ కు చెందిన రాకేష్ కుమార్, కన్నయ్య కుమారులు వీరిద్దరూ మాదాసు మాన్యలక్ష్మి ,తలారి పద్మ ,బడే ప్రేమల ,బడే సత్తయ్య లా ఇంటి వద్దకు వెళ్లి పట్ట గొలుసులు శుభ్రం చేస్తామని వారికి మాయ మాటలు నమ్మి వెండి వస్తువులను ,బంగారు వస్తువులను ,రసాయన లిక్విడ్లు కలిపి బరువు తక్కువ చేసి మోసం మోసం చేసినారని బాధితులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరిపి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గుర్తుతెలియని వ్యక్తుల వద్ద ఎలాంటి బంగారు వెండి వస్తువులను సుప్రపరచు కోవద్దని మండలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆస్తి కోసం పెంచిన తల్లిని హత్య చేసిన దత్తత కొడుకు

**సుల్తానాబాద్, జనవరి 12: (ప్రజా జ్యోతి):** ఆస్తి ఆశతో పెంచిన దత్తత తల్లినే కిరాతకంగా హత్య చేసిన ఘటన సుల్తానాబాద్ మండలంలోని కొమండ్లపల్లి గ్రామంలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారరౌకొమండ్లపల్లి గ్రామానికి చెందిన ఐలవేని భాగ్యమ్మ (64), భర్త లేట్ రాజయ్య. సంతానం లేకపోవడంతో తన మరిది కుమారుడైన ఐలవేని సాయి (28)ను దత్తత తీసుకుని పెంచింది. అయితే గత నాలుగు నెలల క్రితం ఆమె భర్త రాజయ్య మృతి చెందడంతో భాగ్యమ్మ ఒంటరిగా జీవనం కొనసాగిస్తోంది.ఈ క్రమంలో దత్తత కొడుకు సాయి మద్యానికి బానిసగా మారి పనులు చేయకుండా తిరుగుతుండడంతో భాగ్యమ్మ అతడిని తరచూ మందలించేది. ఇదే విషయాన్ని మనస్సులో పెట్టుకున్న నిందితుడు, ఆమెను హత్య చేస్తే ఆస్తి తనకే దక్కుతుందనే దురుద్దేశంతో హత్యకు పథకం వేశాడు.నిన్న (11-01-2026) రాత్రి సుమారు 11 గంటల సమయంలో భాగ్యమ్మకు మద్యం తాగించి, అనంతరం గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై అనుమానం వచ్చిన మృతురాలి బంధువులు నిందితుడిని గట్టిగా ప్రశ్నించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.మృతురాలి అన్న పిట్టల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేశారు. ఘటన స్థలాన్ని సీఐ సుల్తానాబాద్ సుబ్బారెడ్డి పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## ఆర్జీ-3 నూతన జీఎం సుంకర మధుసూదన్‌కు టీబీజీకేఎస్ ఘన సత్కారం

**రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** సింగరేణి ఆర్జీ-3 ప్రాంతానికి నూతనంగా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్‌కు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో ఘన స్వాగత సత్కారం నిర్వహించారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్‌జీ--3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య నేతృత్వంలో సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, ఓసీ-1, ఓసీ-2, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్, సిహెచ్‌పి పిట్ కమిటీ సభ్యులు పాల్గొని పూలబొకేలు అందించి శాలువాతో జీఎంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ, కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను మాత్రమే కాకుండా, వాటిని మించి సాధించే దిశగా యాజమాన్యం--కార్మికులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని, కాలనీలు, క్వార్టర్లలో సమస్యలు లేకుండా చూసుకుంటామని, ఉద్యోగుల సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యూనియన్ నాయకులు స్వాగతం తెలుపుతూ సత్కరించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీబీజీకేఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ, గత పదేళ్లుగా గుర్తింపు సంఘంగా పనిచేసిన అనుభవంతో కంపెనీ పురోగతికి, కార్మికుల సంక్షేమానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎప్పటికప్పుడు కృషి చేస్తోందన్నారు. ఇకముందు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ కార్మికుల సమస్యలను



యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులపై అనవసర ఒత్తిడి లేకుండా భద్రతతో కూడిన పని విధానాలను టీబీజీకేఎస్ స్వాగతిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్, బోయినపల్లి శ్రీకాంతరావు, ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, ఓసీ పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, గిటుకు శ్రీనివాస్, బేస్ వర్క్‌షాప్ పిట్ సెక్రటరీలు చిప్ప సురేష్, భోగం పూర్ణాకర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు వీరగోని సంతోష్ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్‌తో పాటు సీనియర్ నాయకులు టి.ప్రవీణ్, సుద్దాల తిరుపతి, కుమ్మరి కుంట వెంకటేశం, మోసం రమేష్, అంబటి చిరంజీవి, పూజారి కిరణ్, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక రాజయ్య, పిట్టల సదయ్య, జగ్గాని యశ్వంత్, సందీప్ రెడ్డి, ఎం.శ్రీనివాస్, గరిమిళ్ళ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## టెంపరరీ రిజిస్ట్రేషన్ లో అడ్రస్, ఆధార్ లో అడ్రస్ ఒకటే ఉన్న రిజిస్ట్రేషన్ చేయని అధికారి

### వాహన రిజిస్ట్రేషన్ లో సంబంధిత పత్రాలు చూసి అప్రూవ్ చేసే అధికారం వున్నా చేయని వైనం

**రాజన్న సిరిసిల్ల అధికార ప్రతినిధి జనవరి 12( ప్రజా జ్యోతి ):**
వాహన రిజిస్ట్రేషన్లకై వచ్చే వాహనదారులకు రిజిస్ట్రేషన్ సమయంలో ఉండే చిన్న చిన్న సమస్యలకు సంబంధిత పత్రాలు చూసి అప్రూవ్ చేసే అధికారం ఉన్నప్పటికీ సరి చేయకుండా తిప్పి పంపుతున్న వైనం రాజన్న సిరిసిల్ల రవాణా శాఖ కార్యాలయంలో కొనసాగుతుంది కొత్త వెహికల్ తీసుకున్న సమయంలో కొన్నిసార్లు వారి యొక్క పాన్ కార్డు తీసుకుంటారు వారి పాన్ కార్డు పైన ఉన్న తండ్రి పేరును టి ఆర్ పేపర్ లో కొన్ని సార్లు రాస్తుంటారు.

ఆధార్ కార్డ్ మరియు పాన్ కార్డు సరిపోల్చుతూ జెన్యూన్ గా ఉంటే అప్రూవ్ చేసే అధికారం ఉన్న అడ్మిషన్ అధికారి అప్రూవ్ చేయకుండా తిప్పి పంపుతున్నారు.

ఆధార్ అడ్రస్ టెంపరరీ రిజిస్ట్రేషన్ అడ్రస్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ భర్త పేరు తండ్రి పేరు వున్నా వేరు గా ఉన్నాయంటు అడ్మినిస్ట్రేటివ్ అధికారి తిప్పి పంపుతున్నారు...

## సుల్తానాబాద్ సర్పంచ్ల ఫోరం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి




**సుల్తానాబాద్, జనవరి 12 ( ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్ మండల సర్పంచ్ల ఫోరం నూతన మండల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఫోరం అధ్యక్ష పదవికి నామని రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుల సమష్టి అభిప్రాయంతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తమైంది.ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్లుగా ఏరుకొండ స్రవంతి రమేష్, అబ్బోజి కవిత బ్రహ్మచారిలను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా కోదాటి సాయికిరణ్, సహాయ కార్యదర్శిగా ఉప్పు లక్ష్మి, క్యాషియర్‌గా జూపల్లి తిరుమలరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికతో సర్పంచ్ల ఫోరం కార్యకలాపాలకు మరింత బలం చేకూరనుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి మాట్లాడుతూౌ మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే సర్పంచ్ల ఫోరం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్పంచుల ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, అందరి సహకారంతో ఫోరాన్ని మరింత చురుకుగా నడిపిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మినుపల ప్రకాష్ రావు, దన్నయ్యకు దామోదర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఫోరం విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## జమ్మికుంట మున్సిపల్ ఓటరు తుది జాబితా విడుదల

**జమ్మికుంట, జనవరి12 ( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ అధికారులు సోమవారం తుది ఓటరు జాబితాను విడుదల చేశారు. మున్సిపాలిటి లో 30 వార్డులు, 60 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. తుది జాబితా లో మొత్తం ఓట్లు 34,455 కాగా పురుషుల ఓట్లు 16,615,మహిళల ఓట్లు 17,639, ఇతరులు 1ఉన్నారు.140 ఓట్లు తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ వెల్లడించారు. అన్ని అభ్యంతరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం తుది జాబితాను ఖరారు చేసినట్లు తెలిపారు..

## సుల్తానాబాద్ సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా కోదాటి సాయికిరణ్ ఏకగ్రీవ ఎన్నిక

**సుల్తానాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో మండలంలోని రామునిపల్లి గ్రామ సర్పంచి కోదాటి సాయికిరణ్ ను ప్రధాన కార్యదర్శిగా సర్పంచ్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కోదాటి సాయికిరణ్ మాట్లాడుతూ, సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఫోరం వేదికగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శిని అభినందించారు.



# ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

**తంగళ్ళపల్లి జనవరి 12 (ప్రజా జ్యోతి):** ఆదర్శ యూత్ క్లబ్ తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన ఆశయాలను కొనసాగించాలని గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం పేర్కొన్నారు. ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,అధ్యక్షులు బాలసాని పరుశరాములు గౌడ్,ఉపాధ్యక్షులు సుద్దాల కరుణాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మోర శ్రీకాంత్,కోశాధికారి కోడం శ్రీధర్,సాంస్కృతిక కార్యదర్శి జిందం సంతోష్,సహాయ కార్యదర్శి అడ్డగట్ల ప్రవీణ్,వాటి



సభ్యులు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**తంగళ్ళపల్లి జనవరి 12 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరెళ్ల నర్సింగం,జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మునిగల రాజు,సీనియర్ నాయకులు పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం,మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి మరియు నాయకులు,కాలనీ వాసులు తదితరులు



పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**నేటి యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద**

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**

**కరీంనగర్ టౌన్ జనవరి 12 (ప్రజా జ్యోతి ):** జాతీయ బీసీ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా జ్యోతి నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 1984 సంవత్సరంలో స్వామి వివేకానంద జయంతిని జనవరి 12 జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించింది అన్నారు. అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ నేతృత్వంలో అధికారికంగా మొదటి వేడుక 1985 జనవరి 12న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించారని అన్నారు. నాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక రాష్ట్రంలో జనవరి 12 నుండి 16 వరకు జాతీయ యువజన ఉత్సవాలు



నిర్వహించడం అభినందనీయం. భారతదేశ ప్రగతి యువ వికాసంతోనే సాధ్యమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన శాఖ సేవ శిక్షణ కార్యక్రమాలు విస్తరించాలని, ప్రతి ఒక్క మండల కేంద్రంలో యువ వికాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నేటి యువత స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలని కోరారు. ఈ దేశాభివృద్ధి యువకుల చేతుల్లోనే ఉందని అన్ని రకాలుగా అవకాశాలను అందిపుచ్చుకొని మంచి మార్గంలో నడవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




**కరీంనగర్ టౌన్ జనవరి 13( ప్రజా జ్యోతి ):** స్వామి వివేకా నంద 164 వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున అఖిలభారతీయ గ్రాహక పంచాయతీ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ లోనీ గ్రంథాలయం, సీనియర్ సిటిజన్ కార్యాలయాల ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి పటానికి అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ అధ్యక్షులు నలువాల రాజేందర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వివేకానంద స్వామి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా వక్తలు స్వామి వివేకానంద బోధనల ఆశయాల గురించి మాట్లాడారు. 7 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్ , బిఈడికళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సుదర్శన్ రామచంద్రమిషన్ ధ్యాన శిక్షకుడు మాస్టర్ రామకృష్ణ రెడ్డి , యువనేత ఉదయ్ లు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి నిచ్చే స్వామి వివేకానంద వారి సందేశాలను యువత గ్రహించి వారి ఆశయాల కు అనుగుణంగా ప్రవర్తనలను అలవర్చుకోవాలని యువతకు పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్, నల్ల సుదర్శన్, సీనియర్ సిటిజన్ కమిటీ అధ్యక్షులు చందా సుధాకర్ , వివేకానంద యూత్ సభ్యులు స్పందన్ సంజీవ్, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మీనారాయణ,గూడెల్లి రాజకుమార్ తోట సాగర్, తోట సతీష్ అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ ఉపాధ్యక్షులు గంధ్ర సత్యనారాయణ రావు , సెక్రటరీ సురభి శ్రీధర్, జిల్లా కార్య నిర్వాహకుడు నాగమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద మహనీయుడు

**– జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్**

**రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :**భారతదేశ గొప్పతనాన్ని, సనాతన ధర్మ విలువలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు.విస్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, అమెరికాలో జరిగిన సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద భారతదేశ తరఫున పాల్గొని సనాతన ధర్మం, హిందూ సంప్రదాయాలు, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచ దేశాల ముందు వివరించారని తెలిపారు. ఆయన ప్రసంగంతో అక్కడి వివిధ మతాల ప్రతినిధులు మంత్రముగ్ధులై, భారతదేశాన్ని అఖండ దేశంగా గౌరవించారని చెప్పారు. స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి ఆలయ వ్యవస్థాపకుడు దొంతుల సురేష్ పాల్గొని స్వామి వివేకానంద సేవలను కొనియాడారు. కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# సారంపల్లి గ్రామపంచాయతీ పెండింగ్ పనులు పునః ప్రారంభం



**తంగళ్ళపల్లి జనవరి 12 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవన పెండింగ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నర్సయ్య మరియు పాలకవర్గ సభ్యులు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంశీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణ కాంగ్రెస్ తో సాకారమైంది

సొంతింటి కల కోసం పదేళ్లుగా నిరీక్షిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు అధికారులకు నాయకులకు విన్నవించుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరై ప్రభుత్వం అందించిన సాయంతో ఇంటిని నిర్మించుకున్న. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసలకు ప్రత్యేక కృతజ్ఞతలు...



చింతకుంట ప్రేమల–శ్రీనివాస్

# లంబాడిపల్లెలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులను అందజేసిన సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి**

**చిగురుమామిడి: 12,(ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను పెద్ద ఎత్తున నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను చాటారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు తగ్గట్టుగా ముగ్గులు వేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ప్రారంభించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి, వార్డు మెంబర్లు నల్లాల మధుసూదన్ రెడ్డి, జెట్టి సంపత్, జీల స్రవంతి, నాగేల్లి కళావతి, ఆది శ్రీకాంత్, చందబోయిన శ్రీలత, మందా లక్ష్మణ్, గ్రామ ప్రజలు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారికి గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# యువతే దేశ భవిష్యత్తు నిర్మాణ శక్తి

**జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**2047 నాటికి భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే యువత నాయకత్వం అవసరం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 12 (ప్రజా జ్యోతి) :** దేశ భవిష్యత్తును నిర్మించే అసలైన శక్తి యువతలోనే ఉందని, విద్య, ఉపాధి, సాంకేతికత, సామాజిక బాధ్యతలపై యువత దృష్టి సారిస్తే 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ గౌరవనీయ ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐఐ -- యంగ్ ఇండియన్స్ (హైదరాబాద్ చాప్టర్) ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో నిర్వహించిన "యూత్ ఇన్ యాక్షన్: 2047 దిశగా భారతదేశం తదుపరి ఎదుగుదలకు నాయకత్వం" అనే అంశంపై జరిగిన ప్యానల్ చర్చలో ఎంపీ వంశీకృష్ణ ప్రముఖ ప్యానలిస్టుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలోని ఆలోచనా శక్తి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలే దేశ పురోగతికి మూలాధారమని అన్నారు. యువత నాయకత్వ గుణాలు అలవర్చుకొని సమాజాభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమర్థవంతమైన యువ నాయకత్వమే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని సాధించగలదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌బీ విద్యార్థులతో పాటు వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, యువ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కథలాపూర్, జనవరి 12(ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దీంతో పాటు మండల కేంద్రంలో, తాండ్రియాల, సిరికొండ హిందూ సేన యూత్, అధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పోతారం గ్రామంలో వివేకానంద జయంతి సందర్భంగా గ్రామ సర్పంచి ధర్మపురి స్వప్న జలంధర్ గ్రామంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన ఇచ్చిన సందేశాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశభక్తి వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శాంతి, సేవ, సద్భావనపై నిరంకారి బాబా సత్సంగం

**కోరుట్ల,జనవరి12 ప్రజాజ్యోతి**
కోరుట్ల పట్టణ కేంద్రంలో సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో నిరంకారి బాబా సత్సంగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సత్సంగంలో బాబా సందేశాలను సుదీక్ష జీ మహారాజ్ వివరించారు. మానవత్వం, ప్రేమ, సేవ భావనలతో సమాజంలో శాంతి నెలకొనాలని ఆమె పిలుపునిచ్చారు. నిరాకార పరమాత్మను గుర్తించి జీవనాన్ని సద్గుణాలతో నడిపితే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందరూ సోదరభావంతో జీవించాలని బోధించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ సభ్యులు సత్యనారాయణ, ప్రభాకర్ చారి, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎదురుగట్ల గోదాదేవి,రంగనాధుల కళ్యాణం.

**వేములవాడ, జనవరి, 12: ప్రజాజ్యోతి**



వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామం నందు సోమవారం రోజున శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథస్వామి వారి కళ్యాణం వైభోవాపేతముగా జరిగింది. అర్చకులు ప్రాత కాలంనుండే స్వామి వారికి సుప్రభాతసేవ మొదలుకొని అన్ని సేవలు ను చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు దర్శనం చేసుకొన్నారు. వేములవాడ పట్టణ వాస్తవ్యులు డాక్టర్ చీకటిమల్ల. వెంకటేశం కుటుంబ సమేతముగా స్వామి వారిని దర్శించి, స్వామీ వారికి వెండి వామ హస్తం సమర్పించారు. ఇట్టి కార్యక్రమం లో ఎదురు గట్ల సర్పంచ్ కడారి. సంధ్య తిరుపతి, మాజీ సర్పంచ్, సోయినేని. కరుణాకర్, దేవస్థానచైర్మన్, పార్లపెల్లి కరుణాకర్, పాలక వర్గం, అర్చకులు, చీకటిమల్ల. వెంకటేశం, ఉమా, మానస, గౌతమ్, శ్రావణి, గ్రామ ప్రజలు, చుట్టూ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి)**



వరకట్నం వేధింపులు భరించలేక జీవితంపై విరక్తి చెంది క్రిమి సంహారక మందు సేవించి వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనతోమోట్లపల్లి గ్రామంలో. విషాదఛాయలు అమ్ముకున్నాయి, మృతురాలి కుటుంబీకులు తెలిపిన వివరాల పతనం ప్రకారం ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మోట్లపల్లి గ్రామానికి చెందిన. పోగుల కావ్య 22 సంవత్సరాలను పెద్దపల్లి మండలం లోని రాఘవపూర్ గ్రామా నికి చెందిన గుండా శ్రావణ్ తో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది కట్నంగా 15 లక్షల రూపాయలతో పాటు 10 తులాల బంగారం ఇచ్చి వివాహం జరిపించారు అయినప్పటికీ మరింత కట్నం కావాలని అత్త కుటుంబీకులువేధింపులకు గురి చేశారు. దీనితో వేధింపులకు భరించలేక జీవితం పై విరక్తి చెంది క్రిందిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. మృతితో గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి కడసారి చూసేందుకు గ్రామస్తులు తాండోపతండాలుగా తరలి వెళ్లారు. కుటుంబీకులు రోధిస్తున్న తీరు చూపరులను కంటతడ పెట్టించింది.

## తండ్రి చితికి నిప్పు పెట్టిన కూతురు

## సుద్దాలలో విషాదం

**కోనరావుపేట: జనవరి.12(ప్రజా జ్యోతి)** కన్న తండ్రి రుణం కొంతైనా తీర్చుకుందామని కూతుళ్లే కొడుకులై తన తండ్రి పాడే మోసి చితికి నిప్పు పెట్టి బోరున విలపించిన ఘటన కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఎగదండి బాబు (56) అనే వ్యక్తి గుంట భూమి లేక గత కొన్నేళ్లుగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు వారిగా వచ్చిన దినసరి కూలీతోనే కుటుంబాన్ని వెళ్లదీస్తున్నాడు. ఈక్రమంలో ఆదివారం రోజున ఆటో కిరాయి వెళ్లి వచ్చాడు. కానీ సోమవారం తెల్లవారు జామున నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకోవాడానికై వెళ్లగా ఒక్కసారిగా అక్కడ్డే కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. గమనించి వైద్యులు గుండెపోటుతో మృతిచెందాడని తెల్చిచెప్పడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య నర్సవ్వ, నలుగురు కూతుళ్లు మమత, స్వప్న, శ్వేత, సాహిత్య ఉండగా ఇద్దరి కూతుళ్లకు వివాహమైంది. ఇంటి పెద్ద దిక్కు ఉన్నట్టుండి మృతిచెందగా ఆ కుటుంబంలో విషాదం నెలకొనగా, కూతుళ్లే తండ్రి పాడేను మోయడంతో పాటు చిన్న కూతురు సాహిత్య తండ్రి చితికి నిప్పుపెట్టింది. తండ్రికి చితికి నిప్పుపెట్టిన కూతుళ్లను చూసి గ్రామస్తులు సైతం కంటతడి పెట్టారు. పేద కుటుంబానికి చెందిన బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కుంటెల్లి నాగరాజు వార్డు సభ్యులు ఆటో కార్మికులు, గ్రామస్తులు కోరుతున్నారు



# పరిశుభ్రతపై సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ.. ప్రజల ప్రశంసలు..

- ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పారిశుద్ధ్యం
- సర్పంచ్ ప్రత్యేక చొరవతో పరిశుభ్ర వాతావరణం
- పారిశుద్ధ్యం పట్టాలెక్కిన కలికోట
- సర్పంచ్‌పై ప్రశంసల వర్షం



**కథలాపూర్, జనవరి 12(ప్రజాజ్యోతి):** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా కథలాపూర్ మండలం కలికోట గ్రామ సర్పంచ్ రామెల్ల రమేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని గ్రామస్తులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, రోజువారీ శుభ్రత పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సర్పంచ్ పంచాయతీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు సూచించారు. సోమవారం గ్రామంలో ప్రధాన వీధుల డ్రైనేజీలను పరిశీలించి సిబ్బందితో గ్రామ వీధులు, డ్రైనేజీలు, ప్రజావసరాల ప్రాంతాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, చెత్త సేకరణను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే వ్యాధులు వ్యాపించకుండా ముందుగా నివారణ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా గ్రామంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగినప్పటికీ పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతోనే పెద్ద మొత్తంలో డ్రైనేజీలు చెత్తతో పేరుకుపోయి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని, ఇంటింటా చెత్తను వేరు చేసి అందజేయాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యవంతమైన గ్రామమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం ముఖ్యమని భావించి పరిశుభ్రతపై నిరంతరం దృష్టి సారిస్తామని సర్పంచ్ రమేష్ తెలిపారు. కాగా రమేష్ ఒకవైపు గ్రామస్థులకు వైద్యుడిగా సేవలు అందిస్తూ మరోవైపు గ్రామ ప్రథమ పౌరుడిగా గ్రామంలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంపై గ్రామస్థులు సర్పంచ్ రమేష్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# బుగ్గారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా తిరుపతి ఏకగ్రీవ ఎన్నిక



**బుగ్గారం జనవరి 12(ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల సర్పంచుల ఫోరం ఎన్నికలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు సమావేశమై ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఫోరం అధ్యక్షులుగా గోపులాపూర్ గ్రామ సర్పంచ్ బీర్పూర్ తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా సిరికొండ గ్రామ సర్పంచ్ పంచిత ధర్మరాజు, ఉపాధ్యక్షులుగా చిన్నాపూర్ గ్రామ సర్పంచ్ గట్టు శారద గంగారాం, కార్యదర్శిగా వెల్గొండ గ్రామ సర్పంచ్ నీలం నందిని సంతోష్, కోశాధికారిగా చందయ్యాపల్లె గ్రామ సర్పంచ్ గాదె మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సర్పంచులు అభినందించారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కోరుట్ల, జనవరి 12 ప్రజాజ్యోతి** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని కొత్త మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి. రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ. వకీల్ లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు అందించిన ఆదర్శాలు, ఆత్మవిశ్వాసం, దేశభక్తి భావనలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతలో చైతన్యాన్ని నింపి, దేశాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని, సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు మహమూద్, రవిచంద్ర, షహెద్ బాబా, రవి, కుమార స్వామీ లు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్యకు అజార్ భాయ్ అభినందనలు




**కోరుట్ల, జనవరి 12 ప్రజాజ్యోతి** ఇటీవల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య ని సోమవారం రోజున ఐకాన్ ట్రావెల్స్ అధినేత అజార్ భాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య కి అజార్ భాయ్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం, అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

**స్వామి నామస్మరణతో మారుమోగిన ఆలయం**

**అశేషంగా తరలివచ్చిన భక్తజనం**



**ఎండపల్లి, జనవరి 12 ( ప్రజాజ్యోతి),** మండలంలోని గుల్లకోట శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు, వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల మేళ తాళాల మధ్య పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో స్వామి అమ్మవారు అలంకరణతో , భక్తులకు కనువిందు చేసే విధంగా, అశేష భక్తజనం మధ్యలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది, ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు, గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది ఇది భగవంతుడిపై భక్తురాలి ప్రేమకు ఆయన అనుగ్రహానికి ప్రత్యేకగా చెబుతారు, దాతలు భక్తులు తమకు తోచిన కళ్యాణ మహోత్సవంలో పాలుపంచుకోవడం భక్తులకు స్వామివారికి అమ్మవారి పై ఉన్న నమ్మకాన్ని, అలాగే ఈ ఉత్సవంలో పాల్గొనడం వల్ల, వివాహం కానీ యువతకు వివాహ యోగం కలుగుతుందని, అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని ఈ కళ్యాణాన్ని తిలకించడం వల్ల దోషాలు తొలగి,సకల శుభాలు కలుగుతాయని పండితులు భక్తులు నమ్ముతారు,కాగా భక్తులు వాడ వాడలా కోలాట నృత్యంతో స్వామి వారిని ఊరేగింపు చేసే కార్యక్రమం భక్తులను ఆకట్టుతుంది,ఈ కళ్యాణం మహోత్సవములో, భక్తులు,సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు,యువత , గ్రామ ప్రజలు, పాల్గొన్నారు,

## 32వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వసీ ఉర్ రెహమాన్ దరఖాస్తు

**- పార్టీని కష్టకాలంలో నడిపించిన వారికే న్యాయం చేయాలి**

**- వసీ ఉర్ రెహమాన్ విజ్ఞప్తి**



**కోరుట్ల, జనవరి 12 ప్రజాజ్యోతి** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన వసీ ఉర్ రెహమాన్ (వసీం) 32వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా తన దరఖాస్తును జువ్వాడి కృష్ణారావుకు అందజేశారు. ఈ సందర్భంగా వసీ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ, తాను ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ పరంగా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాలను కోరుట్ల పట్టణంలో,మరియు జిల్లా స్థాయిలో చురుకుగా ముందుకు తీసుకెళ్తున్నానని పేర్కొన్నారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, స్వల్ప ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఓటమి పాలయ్యానని గుర్తు చేశారు. అయినప్పటికీ ఎన్నో రాజకీయ అవకాశాలు వచ్చినా పార్టీని విడిచిపెట్టకుండా కాంగ్రెస్‌తోనే నిలబడినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో గెలిచిన కౌన్సిలర్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి తన ఇంచార్జ్‌గా ఉన్న వార్డుల్లో టికెట్ ఆశించడం బాధాకరమని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడి, ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన కార్యకర్తలకు, నాయకులకే టికెట్లలో ప్రాధాన్యత ఇవ్వాలని వసీ ఉర్ రెహమాన్ పార్టీ నాయకత్వాన్ని కోరారు. తనకు అవకాశం కల్పిస్తే 32వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండాను గెలుపు దిశగా నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

## ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల టౌన్, జనవరి 12,(ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. 2026 జనవరి12 సోమవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36



ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో బీఆర్ఎస్ తరపున మళ్లీ బరిలోకి ఎండీ. మోసిన్

## ప్రజల ఆశీర్వాదంతో ఈసారి విజయం సాధిస్తానని ధీమా

**కోరుట్ల, జనవరి 12 ప్రజాజ్యోతి**

రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కోరుట్ల పట్టణంలోని 19వ వార్డులో ఎండీ. మోసిన్ మరోసారి ప్రజల ముందుకు వచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో పరాజయం పాలైనప్పటికీ, ప్రజలపై నమ్మకంతో ఈసారి మరింత ఉత్సాహంగా ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఎండీ. మోసిన్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో తనకు అందించిన ఆదరణను మరువలేనిదిగా పేర్కొన్నారు. గతంలో కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ, ప్రజల ప్రేమాభిమానాలు నాకు మరింత బాధ్యతను గుర్తుచేశాయి. ఈసారి 19వ వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాను అని తెలిపారు. వార్డు అభివృద్ధి,



మౌలిక వసతుల కల్పన, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పేదల సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. మన వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే ప్రజల ఆశీర్వాదం తప్పనిసరి. ఒకసారి నాకు అవకాశం ఇస్తే, మాటలతో కాకుండా పనులతోనే మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ఈసారి మీ విలువైన ఓటును నాకు వేసి గెలిపించాలని కోరుతున్నాను అని ఎండీ మోసిన్ వార్డ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 19వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా కొనసాగుతున్న ఎండీ. మోసిన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

# మున్సిపల్ అధికారుల బాధ్యతారాహిత్యంపై మాజీ మంత్రి జీవన్‌రెడ్డి తీవ్ర విమర్శలు



**జగిత్యాల టౌన్,జనవరి 12,(ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పూర్తిగా బాధ్యత రాహిత్యం గా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్ల లో 16 మంది కమిషనర్లు మారడం. ఎనిమిది మంది జైలు పాలు కావడం.తెలంగాణ రాష్ట్రంలోనే కాదు భారత దేశంలోనే జరిగిన సందర్భం లేదు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలన అధికారుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరం. జగిత్యాలలో నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా చేపట్టడం. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడానికి..అవకాశం ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.అనుమతులకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాల పై చర్యలు చేపట్టడం మునిసిపల్ అధికారుల బాధ్యతనా.. కాదా.మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టేందుకు కోర్టు మున్సిపల్ అధికారులకు సూచించినా చర్యలు లేవు.సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఉంది.అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు ఉందా లేదా.అక్టోబర్ 14న కలెక్టర్ కు లేఖ రాయడంతో 29 నవంబర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన.అనుమతులకు భిన్నంగా నిర్మించిన మున్సిపాలిటీ అధికారులు వాటి పై చర్యలు తీసుకోవడం లేదు.సీ ఏం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారు.ప్రభుత్వం మారిన తర్వాత కూడా మార్పు రాకపోవడంతో అధికారుల బాధ్యతరాహిత్యం ప్రభావం ప్రభుత్వం పై పడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ కింద జగిత్యాల పట్టణానికి నిధులు మంజూరు చేసింది.ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి కి వెళ్లే 60 ఫీట్ల రోడ్డుకు కనీసం 60 మార్కింగ్ కూడా ఇవ్వలేదు.ధర్మ సముద్రం నుండి వచ్చే నీరు ఓవర్ఫ్లో అయి చింతకుంట కు చేరుతుంది.వంతెన నిర్మాణం చేస్తే మినహా రోడ్డు నిలిచే పరిస్థితి లేదు.మున్సిపల్ అధికారులు 3.60 కోట్లు బీటీ రోడ్డు వేస్తున్నట్లు అంచనా రూపొందించడం ఆశ్చర్యం కలిగిస్తుంది.అధికారులు సి సి రోడ్డు వేసే చోట. బీ టి రోడ్డు వేస్తున్నారు బీ టి రోడ్డు వేసే చోట సీ సీ రోడ్డు వేస్తున్నారు.మున్సిపల్ నోడల్ ఏజెన్సీ. అన్ని విభాగాలను సమన్వయం చేసుకోవాలి.ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు లో నడి రోడ్డు పై నిర్మాణం చేపట్టినా మున్సిపల్ అధికారులకు కళ్ళు కనపడతలేవా.దీనికి టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యులు కాదా అని అన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సారంగాపూర్ ,జనవరి 12, (ప్రజా జ్యోతి):**



సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్ పంచాయతీ పాలకవర్గం వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వివేకానందుడి బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి, కారోబర్,గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంఘ భవన నిర్మాణం అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి...

**జగిత్యాల ప్రతినిధి, జనవరి 12,(ప్రజాజ్యోతి :**



జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలోని మాల కుల సంఘం భవనం నిర్మాణం పనులను అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ దావ తిరుపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు సంఘం స్వంత భూమి విక్రయించి, నూతన భవన నిర్మాణం చేపట్టాగా మాల కులానికే చెందిన ఓ వ్యక్తి ఉదేశ్య పూర్వకంగా నిర్మాణ పనులను అడ్డుకుంటున్నాడని, అదేవిధంగా సంఘాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తిపన్నపేట మాల కుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# టిపియూఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా వోడ్నాల రాజశేఖర్



**జగిత్యాల టౌన్, జనవరి 12,(ప్రజాజ్యోతి**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించినటువంటి ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షునిగా జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుడు వోడ్నాల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వోడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల విద్యారంగ సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని తపస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాదరావు ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ రాష్ట్ర బాధ్యులు ఆయిల్నేని నరేందర్ రావు, గడ్డం మైపాల్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ మండల స్థాయి కార్యకర్త నుండి మండల అధ్యక్షుడిగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివిధ హోదాల్లో బాధ్యతగా వ్యవహరిస్తూ ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ సంఘ భావజాలాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడిపల్లిలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



**మేడిపల్లి జనవరి 12 (ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జీవన విధానం వారు సూచించిన మార్గం నేటి యువతరానికి ఆదర్శప్రాయం అని విశ్వసిస్తూ వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతశీ చేసినారు...

# భూపాలపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 12**
భూపాలల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లిలో శ్రీ రామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులకు, జంగేడులో మదేలయ్య మరియు శ్రీ రామాలయ నిర్మాణ పనులకు, రాంనగర్ లో దర్గా వద్ద ప్రహరీ గోడ నిర్మాణ పనులతో పాటు రూ.150 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఇతర ముఖ్య నేతలతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పట్టణ సుందరీకరణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా మున్సిపల్ పరిపాలనను మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే భూపాలపల్లి మున్సిపాలిటీని రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టవచ్చని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# కాళేశ్వరం లక్ష్మీదేవర బోనాలు

**జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ ఆధ్వర్యంలో టీషర్ట్స్ పంపిణీ**



**కాళేశ్వరం, జనవరి 12 :ప్రజా జ్యోతి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం గ్రామ నాయకపోడ్ ఆరాధ్యదైవమైన శ్రీ లక్ష్మీదేవర బోనాల జాతరను పురస్కరించుకొని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో 30 టీషర్ట్స్‌ను భక్తులకు మరియు గ్రామ యువతకు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ లక్ష్మీదేవర బోనాల జాతర కాళేశ్వరం గ్రామ ప్రజల ఆచార సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ "లక్ష్మీదేవర బోనాల జాతర కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది గ్రామ ఐక్యతకు, సంస్కృతి పరిరక్షణకు నిదర్శనం. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సహకరించాలి" అని తెలిపారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు. భక్తుల సందడి, భక్తి శ్రద్ధలతో కాళేశ్వరం గ్రామం ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది.గ్రామ ప్రజలందరూ శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జాతర కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ లక్ష్మీదేవర స్వామి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

# వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెయిన్బో యూత్‌కు చారిత్రాత్మక గౌరవం

**"అక్కరాజుపల్లి యువత సేవా కృషికి జిల్లాల స్థాయిలో లభించిన గొప్ప గుర్తింపు"**

**తరిగొప్పుల జనవరి 12 ప్రజాజ్యోతి :**
అక్కరాజుపల్లి గ్రామ చరిత్రలో నిలిచిపోయే ఒక గర్వకారణ ఘడియ చేర్యాల కళ్యాణి గార్డెన్‌లో ఆవిర్భవించింది. వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో, సిద్ధిపేట జనగాం జిల్లాల పరిధిలో బెస్ట్ యూత్ అసోసియేషన్‌గా అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ను ఎంపిక చేసి, అవార్డు తో పాటు రూ.5,000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వివేకానంద టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కలకోటి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ "రెయిన్బో యూత్ అసోసియేషన్ యువత శక్తిని సేవగా మార్చుతూ గ్రామానికి కొత్త గుర్తింపు తెస్తోంది. చెట్ల నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు, అవసరమైన వారికి

# స్వామి వివేకానంద విగ్రహన్ని ఆవిష్కరన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్,జనవరి 12,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం లోని 1వ వార్డు శ్రీ వివేకానంద విద్యానగర్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద విగ్రహన్ని ఆవిష్కరణ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్ గట్టు సతీష్ పురుషోత్తం రావు సంజీవ్ రావు గడ్డం నారాయణ రెడ్డి పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్ బెద్దల ప్రవీణ్




**ఎండపల్లి జనవరి 12,( ప్రజా జ్యోతి)**
మండల పరిధిలోని పడకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్, బెద్దల ప్రవీణ్ ఆధ్వర్యంలో,నర్సరీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నర్సరీ తో మన గ్రామం పచ్చదనంగా మారనుందని, పల్లెలు పరిశుభ్రంగా ఉంటే ఆ పల్లెలో నీ ప్రజలు ఆరోగ్యం సుభిక్షంగా ఉంటారనీ, గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని నిర్వహించినట్లు నర్సరీ పనులు ప్రారంభించామని తెలిపారు,ఈ కార్యక్రమం లో,గ్రామ పంచాయతీ కార్యదర్శి కొప్పు విజయ్ ఉపాధి హామీ సహాయకులు అశోక్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి



**మేడిపల్లి జనవరి 12 (ప్రజా జ్యోతి)**
మేడిపల్లి మండలం పోరుమల్లలో వ్యవసాయ సంబంధిత ప్రభుత్వ పథకాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ రైతులతో సోమవారం కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ క్యాంప్ ను సందర్శించిన వ్యవసాయ అధికారి, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎ ఈ ఓ ద్వారా గాని మీసేవ ద్వారా గాని తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ఆధార్ లింక్ ఉన్న మొబైల్ తో వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదం వినోద్ కుమార్,సర్పంచ్ గుయ్య అంజన్న,ఉప సర్పంచ్ ప్రణయ్, ఏఈఓ రాధా,నవీన్ రైతులు పాల్గొన్నారు.